# WORKSHOP ON UNION BUDGET

Y. Satya Kumar,National BJP Secretary, Social & Political Expert, Lanka Dinakar, F.C.A
Economic & Financial Expert, Member BJP ,Union Budget and Mr. Chandu Sambasiva Rao,BJP Union Budget Committee member conducted a knowledge gaining session on Union Budget 2023-24, 08-02-2023 / 3:00 p.m. to 5:00 p.m.

During addressing students, the resource persons emphasized that:

Finance Minister Nirmala Sitharaman presented the Union Budget 2023-24 on a positive roadmap with fiscal deficit for 2023-24 at 5.9 percent of GDP well below the 6.4% budgeted for 2022-23. The fiscal deficit for 2021-22 was 6.7%, which was lower than the revised budget estimates of 6.9%. With an aim to reduce its fiscal deficit to less than 6% of GDP for the first time since the fiscal year ended March 2020, while increasing capital spending to support growth. She made adjustments to the income tax system and emphasised projects related to agriculture and tourism, introducing a new agriculture accelerator fund and putting tourism promotion on “mission mode.”

This sixth budget address and the last comprehensive one for the Modi administration before the Lok Sabha elections early the next year. The Union Budget for this year focuses on seven important topics, including “inclusive development,” “reaching the last mile,” “unleashing the potential,” “green growth,” “young power,” and “financial sector. he success of digital payments needs to be duplicated in the agricultural sector, so we introduced a programme for digital agriculture infrastructure in the Union Budget. Infrastructure spending of an unprecedented Rs 10 lakh crore will speed up and revitalise development. Cooperatives will become the rural economy’s pivot as a result of the budget


GPS Map Camera
Vaddeswaram, Andhra Pradesh, India
CJRF+GJ2, K L UNIVERSITY, Vaddeswaram,
Andhra Pradesh 522303, India
Lat 16.441214°
Long 80.623955°
08/02/23 03:08 PM GMT +05:30
Google


GPS Map Camera
Vaddeswaram, Andhra Pradesh, India
CJRF+GJ2, K L UNIVERSITY, Vaddeswaram,
Andhra Pradesh 522303, India
Lat 16.441261°
Long 80.623938°
08/02/23 04:11 PM GMT +05:30
Google

సాక్షి

# కేఎల్‌యూలో కేంద్ర బడ్జెట్‌పై వర్క్‌షాప్

**తాడేపల్లిరూరల్:** తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో బుధవారం కేంద్ర బడ్జెట్‌పై ఒక్క రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ కార్యదర్శి వై. సత్యకుమార్ విచ్చేసి తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై ఉపన్యసించారు. కేంద్ర బడ్జెట్ కమిటీ సభ్యులు చందూ సాంబశివరావు, లంకా దినకర్ మాట్లాడారు. అనంతరం సత్యకుమార్‌ను డీన్ డాక్టర్ చప్పిడి హనుమంతరావు ఘనంగా సత్కరించారు. వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రొ.వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ ఎ.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న మిల్లెట్ బఫెట్..**

వర్సిటీలో జరిగిన తృణధాన్యాల వంటకాల ప్రదర్శనలు, పోటీలను వై.సత్యకుమార్ ప్రారంభించారు. వర్సిటీ ఫుడ్ టెక్నాలజీ విభాగ అధిపతి డాక్టర్ కె. శ్రీనివాసులు, విద్యార్థి వ్యవహాల డీన్ డాక్టర్ చప్పిడి హనుమంతరావులు మాట్లాడారు. వి.దేవిశ్రీ రాగులతో తయారు చేసిన బిస్కెట్‌కు ప్రథమ బహుమతి దక్కించుకోగా, కొర్రలతో కేక్‌ను తయారుచేసిన సిహెచ్ అక్షయ ద్వితీయ బహుమతి అందుకుంది. తృతీయ బహుమతిని డి.తరుణ్ గెలుపొందారు.

Date: 09/02/2023, Edition: Guntur(Mangalagiri), Page: 11
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

57.08 టీఎంసీలకు సమానం

# ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్న మోదీ

● బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్

తాడేపల్లి, ఫిబ్రవరి 8: భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రధాని మోదీ శతవిధాలుగా ప్రయత్నం చేస్తున్నారని, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టాలన్నదే ప్రధాని మోదీ ఆశయమని బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ అన్నారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో కేంద్ర బడ్జెట్‌పై ఏర్పాటుచేసిన ఒక్క రోజు వర్క్‌షాపుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ మాటలు గుర్తు చేస్తూ రోడ్లు వేయడం వలనే అమెరికా ధనవంతులు కలిగిన దేశంగా మారిందనే విషయాన్ని గమనించాలని చెప్పారన్నారు. మోడీ ఆలోచనా విధానాన్ని యువత అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్ కమిటి సభ్యులు చందు సాంబశివరావు మాట్లాడుతూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పైనే ఎక్కువగా దృష్టి సారించాలని తెలిపారు. రూ.13.7 లక్షలకోట్ల జీడీపీ కలిగిన దేశం మనదని వ్యాఖ్యానించారు.



సదస్సులో పాల్గొన్న బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్

కేంద్ర బడ్జెట్ కమిటి సభ్యుడు లంక దినకర్ మాట్లాడుతూ ఉద్యోగాల కల్పనలో ప్రదాని మోదీకి ఎవరూ సాటిరారన్నారు. ఈ బడ్జెట్‌లో నిరుద్యోగుల కోసం ప్రధాన మంత్రి కౌసల్ వికాస్ యోజన పథకం ద్వారా ఆరు కోట్ల మంది దేశ యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ చప్పిడి హనుమంతరావు, వీసీ డాక్టర్ సారధి వర్మ, ప్రో వీసీ డాక్టర్ వెంకటరామ్, రిజిస్ట్రార్ జగదీష్, శాక్ అసోసియేట్ డీన్ డాక్టర్ రూత్ రమ్య, డాక్టర్ కేసీ రెడ్డి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 09/02/2023, Edition: Guntur, Page: 6
Source : https://epaper.andhrajyothy.com